Regd. No. B/NL 13

ఏకప్రతి 40 పైసలు

శుక్రవారం 18-4-75

12-4-75 శనివారం నుండి
నెల్లూరు వెంకటేశ్వరటాకీస్‌లో
రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్సు
సమర్పించు

సినిమా వైభవం

ప్రపంచ తెలుగు మహాసభల సహాయార్థం
తెలుగు సినీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వారు
ప్రదర్శించిన నాటికాల చిత్రరూపమే
—సినిమా వైభవం —

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 16

18-4-75 తేది శుక్రవారం నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
మ్యాట్నీతో ప్రారంభం

HUM SHAKAL
హమ్ షకల్
(హిందీ)

రాజేష్‌ఖన్నా, మౌసమీచటర్జీ, తనూజ
నటించిన చిత్రం

# తలలూపించిన తెలుగు సభలు

## వెంగళరావు కార్యశీలి; శుష్కప్రియవాదికాదు!

( మా హైదరాబాదు విలేఖరి )

ప్రపంచ తెలుగు మహాసభలు బ్రహ్మాండంగా, దిగ్విజయంగా జరిగాయి. అవకతవకలు పలికిన వారందరూ తెల్లబోయి, తోకలు ముడిచారు. చివరి రోజువరకు అసలు ఏర్పాట్లు పూర్తికాలేదు కదా ఏం జరుగుతాయి అని పెదవి విరచినవారు కూడా తలలూపి శభాష్ అన్నారు కూడా!

ఊరేగింపు కన్నులకింపుగావుంది. చాలావరకు కార్యక్రమాలు అన్నీ నిర్ణీత సమయానికే ప్రారంభంకావడం ఆ కీర్తి మహాసభల కార్యకర్తలకు, వారి వెనుకవుండి నడిపించిన ముఖ్యమంత్రి వెంగళరావు, విద్యామంత్రి మండలి, ఇతర మంత్రులకు దక్కుతుంది. మొదటి రెండురోజులు లక్షల ప్రజలు వచ్చారు. తర్వాత కాస్త జనం నీరసపడినా సభలు శోభాయమానంగానే జరిగాయి.

ఒక్కటిమాత్రం నిజం. రాష్ట్రం నాలుగు మూలలనుండి జనం వచ్చారు. ప్రతినిధులు ఎన్నో దేశాలనుండి వచ్చారు. విదేశాల ప్రతినిధులు మరీ ఉత్సాహంతో పాల్గొన్నారు. సంఖ్యాపరంగా ఇరుగుపొరుగు దేశాలలో ఉన్న తెలుగువారి ప్రాతినిధ్యం కొంచెం ఇందులో హెచ్చు. వారికి తెలుగుపట్ల గల మమకారం అభినందనీయం. సరేసరి– మహారాష్ట్ర, కర్నాటక, తమిళ రాష్ట్రాల నుండికూడా తండాలుగా వచ్చారు. ఢిల్లీ నుండి తెలుగువారి ప్రాతినిధ్యంకూడా దండిగానేవుంది. ఇందులో ఎందరో పాత్రికేయులున్నారుకూడా.

ఆంధ్రులపై ఒక అపవాదువుంది– మాటలు కోటలుదాటుతాయిగాని మనుష్యులు గుమ్మం (ద్వారం) దాటరు అని. సభలకు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన తెలుగు ప్రతినిధులను చూస్తుంటే, కనీసం ఒక కాలంలో తెలుగువాడు సముద్రాల కావలి దేశాలకు పోవడానికి జంకేవాడు కాదు అని తెలుస్తుంది.

రోజు వారి కార్యక్రమాలు చూస్తుంటే బయటికి కనపడకుండా ఎంతటి ఏర్పాట్లు జరిగాయో తెలుస్తుంది. తరతరాల తెలుగు జాతి వైభవం పేకతో నిలిపిన చారిత్రాత్మక ప్రదర్శన చాలా ఘనమయినది–సంవత్సరాలమీద జరపాల్సిన కృషి ఇది. సమగ్రంగా లేకపోవడమే యీ కృషికి లోపమయితే కాలక్రమేణా ఆ లోపంకూడా తీరుతుంది.

కాకతీయనగర్ మహాసభలకు ఆటపట్టు. నాగార్జునపీఠం రోజు వారి చర్చలు ఇష్టాగోష్టులు జరిపే స్థలంపేరు. తెలుగువారి సాహిత్య, సాంస్కృతిక వికాసాలకు సంబంధించిన ఎన్నోవిషయాలు ప్రస్తావనకు వచ్చాయి. —కొరవ 2 పేజీలో


పినాకినిలో
ఈవారం విశేషాలు

నెల్లూర్లో ఫ్యాషన్లను
ఇంత స్వల్పకాలంలోనే
పినాకిని ఎట్లా
మార్చివేయగల్గింది?

పినాకినిసూపర్ మార్కెట్
టెక్స్టయిల్స్ కౌంటర్లో
ఆ రద్దీ ఏమిటంటారు?

(కొరవ 4-వ పేజీలో)

SHAW WALLACE, USHA, JYOTHI, EVEREST




ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

షా వాలెస్ కంపెనీ వారి

డీజల్ ఆయిల్ ఇంజన్లు, మోనోబ్లాకు మోటార్లు

ఉషా కంపెనీవారి హైస్పీడు డీజలుఆయిల్ ఇంజనులు.

జ్యోతి కంపెనీవారి మోనోబ్లాకు మోటార్లు

రాజకోట 'ఎవరెస్టు' ఇంజన్లు 6 H.P. నుండి 16 H.P. వరకు

మరియు వాఏస్ ఇండియావారి పి. ఎ. సి. పైపులు, జి. ఐ. పైపులు, ఫిట్టింగులు, పంపులు, పవరుకెపాసిటర్లు

కిర్లోస్కర్ స్టార్టర్లు, సరసమైన ధరలకు మావద్ద దొరకును.

తయారీ లోపమునకు కంపెనీవారి తరపున మేము జవాబుదారిగా ఉండగలవారము.

గమనిక: మా షా వాలెస్ ఆయిల్ ఇంజను గొప్పతనము శ్రీ చింతా వెంకటసుబ్బారెడ్డి - కోవూరు వారిద్వారా తెలుసుకొనవచ్చును

A. RAJAIAH ENGINEERING COMPANY,

SUBEDARPET ROAD — NELLORE

Phone: 1104

# ఆయిల్ రాజకీయాలు-
# అగ్రరాజ్యాల అగచాట్లు-
# బడుగుదేశాల బాధలు

ఇరుసున కందెనపెట్టక పరమేశ్వరు బండియైన పోదు సుమతీ! (పై సంపాదన వెనకటిరోజుల్లో అత్యల్పంగా నైనా సర్వసాధారణంగా మామూళ్ల అనేపేరుతో ప్రచలితంగావున్న దృశ్యంపై వ్యంగ్యోక్తి ఇందులో ఇమిడి వున్నది. అది వేరే విషయం). అవును, బండి అనేది నడవడానికి ఏదోఒక రకమైన కందెన, సంచాలకశక్తి, ఇంధనం అవసరం. బొగ్గు, విద్యుత్తు, చమురు ఇటువంటి ఇంధనాలు. వీటిలో చమురు, ఆయిల్ ఒకటి. దీని ఆధారంపై ప్రస్తుతం సంపన్న దేశాలన్నీ తమ ఉత్పత్తి కార్యక్రమాలను సాగించుకుని వర్ధిల్లుతున్నవి. ఈఆయిల్ భూగర్భాంతరాలలో దొరుకుతుంది. అందులో అరబ్ సీమలలో, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అధికంగా లభ్యమవుతుంది.

ఇజ్రాయిల్ సీమకు తమకు వచ్చిన పేచీలో, చివరకు ఆయిల్ ఆయుధ ప్రయోగంచేసి, ఇజ్రాయిల్ సీమకు అండగా నిల్చిన సంపన్న దేశాలకు గింగిరాలు తిరిగేటంత దెబ్బను అరబ్బీసీమలు కొట్టినతదుపరి జరిగిన కథంతా పాఠకులకు పరిచయమే. సంపన్న సీమలతోబాటు, ఆయిల్ ధర పెరుగుదల, వృద్ధికి రావలసిన మనదేశంవంటి సీమలను అమితంగా బాధించినది.

**చుండి జగన్నాథం**


అంతట వృద్ధికివచ్చే దేశాలకు విపరీతమైన ఆందోళన కలిగింది. సంపన్నదేశాల అభివృద్ధి భంగపడితే, బడుగుదేశాల అభివృద్ధే ఆగిపోయేస్థితి వచ్చింది. అప్పుడు తమకు అధికధరలవల్ల వచ్చేసొమ్మును అభివృద్ధికి సహాయంగా ఇవ్వడానికి అరబ్ ఆయిల్సీమలు అంగీకరించినవి. సంపన్న సీమలలోని ద్రవ్యనిధులలో తమసొమ్మును డిపాజిట్ చేయడానికికూడా అరబ్ ఆయిల్ సీమలు అంగీకరించినవి. అమెరికన్ బ్యాంకులలో, కంపెనీలలో ఈ సీమలు తమ సొమ్మును పెట్టేముందు, ఆ సంస్థల డైరెక్టర్లలో పలుకుబడిగల యూదులు (Jews) వుండరాదని షరతు విధించినవి ఆ పేచీ ఏదోవిధాన సర్దుబాటయినది.

ఈలోగా వృద్ధికివచ్చే చిన్నదేశాలు, అరబ్ ఆయిల్ సీమలు కూడబలుక్కున్నవి. 'మీరు ఆయిల్ కోసం ధరలెక్కువ అడిగినట్లే మా ముడిసరుకులకోసం ఎక్కువ ధరలడిగి సంపన్నదేశాలను కాళ్ళబేరానికి తెస్తాం'-అని అనుకున్నవి.

ఇంతలో సంపన్న దేశాలలో రెండు చీలికలు వచ్చినవి. అవసరమైతే ఆయిల్ దేశాలపై దండెత్తి, గనులను వశపరచుకుని, నడిపి, ఆయిల్ అవసరాలను సరసమైన ధరలకు పొందుదాం-అని అమెరికా అనేకసార్లు ప్రస్తావించినది. ఇందులోని అపాయాన్ని గమనించి, ఇతర సంపన్న రాజ్యాలు కూడిరాలేదు. అట్లయినప్పుడు, అందరంకలిసి ఆయిల్ రాజ్యాలతో చర్చించుకుందామని, మొదట కొందరు-పిమ్మట అందరు అనుకున్నారు. అందుకై పారిస్ ( ఫ్రాన్సు రాజధానినగరం ) లో కొన్ని సంపన్నరాజ్యాలు, అరబ్ ఆయిల్ సీమలు, వృద్ధికివచ్చే సీమలు కలిసివచ్చినవి.

త్వరలో ఇంకా చాలారాజ్యాలుకూడి చర్చించే సమావేశం జరపవలెనని ఈ సభలో అనుకున్నారు. కాని, ఒక అంశంలో వివాదం పెరిగింది. ఆయిల్, ఇతర ముడిసరుకుల ధరలు కలిసి చర్చించుకోవాలని అరబ్ ఆయిల్ సీమలు, చిన్న రాజ్యాలు కలిసి పట్టుబట్టినవి. ఆయిల్ సంగతి మాత్రమే విచారింతామని అమెరికా ఇతరులకు నచ్చచెప్పడానికి ప్రయత్నించినది. సాఫల్యం లభించలేదు. సంపన్న దేశాలు 20 కలసి ఇంతకుమునుపే ఒకకూటమిగా ఏర్పడినవి. వీటి ఒత్తిడి ఏమైనా ఫలప్రదం అవుతుందేమోనని అమెరికా కొంతసేపు వేచిచూచినది. చివరకు లాభంలేదని, అన్నిసంగతులు అందరుకలిసి ప్రస్తావించుకునే సమావేశమే ఉత్తమమనే ప్రతిపాదనను అమెరికా అంగీకరించక తప్పలేదు.

ఇందువల్లన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలలో ఎటువంటి మార్పువస్తుందో చూడవలసియున్నది.



వాకాడు గవర్నమెంటు హాస్పిటల్‌కు 9 తేది ప్రారంభోత్సవం జరిపి వుపన్యసిస్తున్న ఆరోగ్య వైద్యశాఖామంత్రి కె. రాజమల్లు. వేదికమీద పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి, జిల్లాఆరోగ్యశాఖాధికారి ఖాజామొహిద్దీన్, మంత్రి ఆనం వెంకటరెడ్డి, ఎం. పి జనార్ధనరెడ్డి.

ఈలోగా ఆయిల్ బదులు మరొక ఇంధనం కోసం అన్వేషణ సాగుతునే వున్నది. ఇది కనిపెట్టి అరబ్ ఆయిల్ రాజ్యాలు తెగించారా తాటిని లాగకుండా, పెద్ద, చిన్న రాజ్యాలన్నిటికీ - తమకూ సుకరమైన మార్గాన్ని అనుసరిస్తాయని విషయజ్ఞులంటున్నారు.

ఈ పంక్తులు వ్రాసేసమయాన, అమెరికా మళ్ళీ మొదటికి వచ్చినదని తెలిసినది. కాని, అట్టివైఖరి లాభసాటి కాదని తెలుసుకుని వెంటనే అమెరికా సవరించుకుంటుందని విషయజ్ఞులు భావిస్తున్నారు.



నెల్లూరు మూలాపేటలో వేంచేసియుండు

# శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవము

## 20-4-75 ఆదివారం నుండి 30-4-75 బుధవారం వరకు జరుగును

భక్తులు విచ్చేసి కార్యక్రమములో పాల్గొని తీర్థప్రసాదములను స్వీకరించి స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ప్రార్థన.

### – ఉత్సవ కార్యక్రమము –

| తేది | వారము | ఉదయము | రాత్రి | ఉభయకర్తలు |
|---|---|---|---|---|
| 20-4-75 | ఆదివారము | | అంకురార్పణ | శేటు బొంతం శెట్టి రాధాకృష్ణయ్య జ్ఞాపకార్థం మాదరజ స్టోర్సు, నెల్లూరు |
| 21-4-75 | సోమవారము | ధ్వజారోహణము | | శ్రీ టి. సుందరరామరెడ్డి, అడ్వకేటు, నెల్లూరు |
| | | | శేషవాహనము (నెల్లూరు ఉత్సవము) | శేటు వనమా పిచ్చయ్యశ్రేష్ఠిగారి జ్ఞాపకార్థం శ్రీ వనమా చెంచయ్యగారి భార్య ధనమ్మగారి వాగ్దానం ప్రకారము శ్రీ దగ్గి వెంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు, పెద్దబజారు, నెల్లూరు. |
| 22-4-75 | మంగళవారము | సూర్యప్రభ | | శ్రీ నాగుంపాటి వరదారెడ్డిగారు(రెడ్డి అండ్ రెడ్డి) నెల్లూరు. |
| | | | హంస ,, | శ్రీ దటి నారాయణశెట్టి, సంతపేట, నెల్లూరు. |
| 23-4-75 | బుధవారము | యాళి | | శ్రీ ఉంగటూరి వేంకటపతిరావు అండ్ బ్రదర్స్, టింబర్ మర్చంట్స్, సంతపేట, నెల్లూరు |
| | | | చంద్రప్రభ ,, | శ్రీ ఇస్కా వెంకమ్మగారు, కాపువీధి, నెల్లూరు. |
| 24-4-75 | గురువారము | పప్పరం | | శ్రీ బెజవాడ నాగేశ్వరరావు 16/10, ముత్తరాజు గోపాలరావు వీధి, నెల్లూరు. |
| | | | హనుమంతసేవ ,, | శ్రీ నారపరెడ్డి సుబ్బారావు, ప్రొ॥ శ్రీ కృష్ణాపెయింట్సు అండ్ హార్డువేర్, సంతపేట, నెల్లూరు. |
| 25-4-75 | శుక్రవారము | మోహిని | | స్వర్గీయ అమరా సుబ్బయ్యగారి భార్య స్వర్గీయ మహలక్ష్మమ్మ జ్ఞాపకార్థం శ్రీమతి నగుటూరు లక్ష్మీకాంతమ్మగారు సంతపేట, నెల్లూరు. |
| | | | గరుడసేవ | శ్రీ మాగుంట కోదండరామరెడ్డిగారు, నవాబుపేట ,నెల్లూరు-2. |
| 26-4-75 | శనివారము | కళ్యాణము | ఏనుగ (సా 5గం.) పేటఉత్సవము | శేటు సూరా వెంకటరెడ్డిగారి దానపత్రముప్రకారము. |
| 27-4-75 | ఆదివారము | రథము | | శేటు నూకల సీతమ్మగారి వీలునామాప్రకారము శ్రీ పేకేటి సుబ్బరాయలుశ్రేష్ఠిగారు, చిన్నబజారు, నెల్లూరు. |
| | | | తిర్చి ,, | శ్రీ కోటారెడ్డి సుబ్బరామిరెడ్డిగారు, రామలింగాపురం, నెల్లూరు. |
| 28-4-75 | సోమవారము | వన్నెతాళి ఉత్సవం | | కీ.శే. పులగోటి పెంచలరెడ్డిగారి జ్ఞాపకార్థం వారిభార్య శేషమ్మగారు అభ్యంకుంవారివీధి,నెల్లూరు. |
| | | | గుజ్జం (నెల్లూరు ఉత్సవం) | కీ.శే. గడగుంట పున్నయ్య జ్ఞాపకార్థం కుమార్తె నాగవరమ్మగారు మధ్యశివాలయవీధి,నెల్లూరు. |
| 29-4-75 | మంగళవారము | తీర్థవాది | | |
| | | | పొన్నవాహనం (నెల్లూరు ఉత్సవం) | కీ.శే. మజ్జిగ సీతారామరెడ్డి, సుబ్బమ్మగార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మజ్జిగ దశరథ రామరెడ్డిగారు (ట్రస్టీ) కాపువీధి, నెల్లూరు. |
| 30-4-75 | బుధవారము | | అవరోహణం (పప్పరం) | శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డిగారు, సిటీ మెడికల్ స్టోర్స్, ట్రంకురోడ్డు, నెల్లూరు. |

బంగారు గరుడసేవ ఉత్సవము బంగారు గరుడవాహనముపై అతివైభవముగా జరుపబడును

### — సంగీత కార్యక్రమము —

| | | |
|---|---|---|
| 20-4-75 ఆదివారం | రా॥ 9-15 | లలితసంగీతం సినీగాయకులు శ్రీ పి కోసిక్ & పార్టీ |
| 21-4-75 సోమ | రా॥ 7-00 | దోనెపూడిసిస్టర్స్ కుమారి లక్ష్మి అండ్ బాల త్రిపురసుందరి గాత్రకచేరి |
| 22-4-75 మంగళ | రా॥ 7-00 | శాక్సాఫోన్ వాయిద్యకచేరి గాయకులు: శ్రీ ఎస్ పి. ఆర్. విఠల్‌రావు. |
| 23-4-75 బుధ | రా॥ 7-00 | శ్రీమతి సి. సరోజ అండ్ లలిత పార్టీ బాంబేసిస్టర్సు (మద్రాసు) గాత్రకచేరి. |
| 24-4-75 నుండి 26-4-75 వరకు | | నాదస్వరకచేరి. నాదస్వరవాయిద్యములో పేర్గాంచిన శ్రీ షేక్ చినమౌలానా అండ్ పార్టీ (శ్రీరంగం). |
| 27-4-75 ఆదివారం | రా॥ 7-00 | శ్రీమతులు లీల అండ్ కుంజుమణిగారలచే (సిక్కిల్‌సిస్టర్స్,మద్రాసు) వేణుగానకచ్చేరి |
| 28-4-75 సోమ | రా॥ 7-00 | వయోలిన్ పోటీకచ్చేరి. పద్మశ్రీ ప్రొఫెసర్ టి. ఎన్. కృష్ణన్ అండ్ కుమారి విజయకృష్ణన్ (మద్రాసు) |
| 29-4-75 మంగళ | రా॥ 7-00 | ఎస్. కల్యాణరామన్ (మద్రాసు) గారిచే గాత్రకచేరి. |
| 30-4-75 బుధ | రా॥ 6-30 | నాట్యాచార్య,తరంగ కేసరిత్యాది బిరుదాంకితులగు శ్రీ నాగరాజు సుబ్బారావు భాగవతులుగారిచే తరంగాష్టపది నృత్యసహిత శ్రీకృష్ణలీలా కథా సంకీర్తనము. |
| | రా॥ 10-00 | మూలాపేట నాట్యమండలివారిచే నాటకలు. |

ఇట్లు, శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థాన పాలకవర్గము

శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు (మేనేజింగ్ ట్రస్టీ) చిన్నచిబవనరుల శాఖామాత్యులు, శ్రీ మన్నెం శ్రీనివాసరెడ్డి, శ్రీ మజ్జిగ దశరథరామరెడ్డి,
శ్రీ ఆనం చంద్రశేఖరరెడ్డి, శ్రీ తుమ్మల సుబ్బారెడ్డిగారలు.

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparaluvari Street Nellore A. P.